మీ సమస్యలకు... ప్రశ్నలకు

# యేసే జవాబు

## విషయ సూచిక

ఎడిటర్ కలం నుండి ........................................ 2

మీరు పొందిన రక్షణ ........................................ 3

ఏది ముఖ్యం ........................................ 5

జాన్ వెస్లీ ప్రార్ధన జీవితం ........................................ 6

వేదాలలో క్రీస్తు ........................................ 8

No Money in learining ........................................ 9

యౌవనస్థులారా మీరు బలవంతులు ........................................ 11

ఓర్పు ........................................ 12

సాక్ష్యము ........................................ 13

జన్మదిన శుభాకాంక్షలు ........................................ 14

ప్రార్ధించండి ........................................ 15

# ఎడిటర్ కలం నుండి...





ప్రభువు నందు ప్రియులైన "యేసే జవాబు" పాఠకులకు, శ్రేయోభిలాషులకు క్రీస్తు నామమున శుభమని చెప్పి వ్రాయునది

దేవుని మహా కృప వలన, ఆయన ఇచ్చిన వాగ్ధానమును బట్టి సంఘ పరిచర్య, "తొలకరి వాన" T.V. పరిచర్య, పత్రిక పరిచర్యలను అనాధ పిల్లల పరిచర్యలను ఎంతో ప్రోత్సాహకరంగా ఆశీర్వాదకరంగా మీ అందరి ప్రార్థనల ద్వారా మరియు సహకారంతో ముందుకు కొనసాగింపచేయుచున్నాము.

అనేక విధములుగా దేవుడు సహాయం చేసినందుకు నిండు వందనములు తెలియజేయు చున్నాను. సువార్తను ప్రకటించుటయే ధ్యేయంగా పెట్టుకొని, ఈ పరిచర్యలో ముందుకు సాగుతుండగా ప్రభువు అనేక మార్గాలను తెరచుచున్నాడు. ప్రపంచపు నలుమూలలకు సువార్తను తీసుకువెళ్ళాలనే భారంతో ప్రార్థిస్తున్నాము. "తొలకరి వాన" అనే T.V. కార్యక్రమాల కొరకు పత్రిక పరిచర్య కొరకు ప్రార్థించండి. ప్రభువు మిమ్మును ప్రేరేపిస్తే మీ కానుకలను పంపుట ద్వారా ఈ పరిచర్యలో పాలిభాగస్థులుకండి.

**- ఎడిటర్ రెవ. జేసుదాస్**

అంకిరెడ్డిపాలెం.

# మీరు పొందిన రక్షణ విషయంలో ఎలా ఉన్నారు?



మీ స్వంత రక్షణను భయముతోను వణుకుతోను కొనసాగించుకొనమని (ఫిలి.2 :12) దేవుని వాక్యము మనకు చెప్పుచున్నది. ఈ హెచ్చరిక చాలామంది నిర్లక్ష్యము చేస్తున్నారు. అందులో చాలామంది సేవకులు కూడా ఉన్నారు. ఎందుకనగా ప్రతి సేవకుడిని ఏదో విధంగా సాతాను తన కుయుక్తి చేత పడగొట్టి ఆ సేవకుని సేవను అతని ఆత్మీయ జీవితమును పాడుచేయాలి అని అనుకుంటాది. అందుచేత సేవకులు మరి జాగ్రత్తతో సొంత రక్షణను కొనసాగించాలి. 1కొరింథీ 9:26 లో, పౌలు తన జీవితము యొక్క మరియొక రహస్యమును మనకు తెలియజేయుచున్నాడు అది ఆయన తన శరీరము కోరినది చేయకుండా, చేయవలసినది చేయునట్టు కఠినముగా తన శరీరమును లోబరచుట అలవరుచుకొనెను. అలా కాకపోయినట్లయితే ఇతరులకు బోధించిన తరువాత ఆయనే భ్రష్టుడనై పోదునేమో అని భయపడుచున్నాడు. ఈయనే ఇంత భయపడుచున్నప్పుడు మనం ఎంత ? భయపడుచున్నామా అని మనం ఒకసారి ఆలోచించుకోవాలి.

మనము ఎలా రక్షణను పోగొట్టుకుంటాము అందుకు ప్రధాన కారణములు 1. కన్ను 2. నాలుక 3. గర్వం 4. దురాశ 5. మాట వినుక పోవుట, 6. ధనము, 7 శరీరము

**1. కన్ను :** మనలను చాల భయంకరమైన జీవితములోనికి తీసుకుపోతాది. అనేక మంది గడిచిన శతాబ్ధాలలో వారి కన్నులు విషయంలో జాగ్రత్త ఉండక పోవుటను బట్టి పడిపోయిరి. దావీదు కన్ను అతనిని పడవేసింది. సంసోను కన్ను అతనిని పడవేసింది. మరి మీ కన్ను ఎలా ఉంది ? యోబు తన కన్నులతో నిబంధన చేసుకొనుచున్నాడు ఎందుకని మీకు తెలుసు 2.సమూ 11:2-4

**2. నాలుక :** నాలుక విషయంలో కూడా మనం చాలా జాగ్రత్త కలిగి యుండాలి. చాలామంది తమ నాలుకను చాలా సమయాలలో సైతాను ఉపయోగించుటకు అనుమతిస్తారు. అలాగుననే నాలుక కూడా చిన్న అవయవమైనను బహుగా అదిరిపడును (అతిశయపడును) ఎంత కొంచెము నిప్పు ఎంత విస్తారమైన అడవిని తగులబెట్టును ? నాలుక అగ్నియే, నాలుక మన అవయములలో ఉంచబడిన పాప ప్రపంచమై సర్వ శరీరమునకు మాలిన్యము కలుగజేయును. యే నరుడను నాలుకను సాధు చేయనేరడు, అది మరణకరమైన విషముతో నిండినది, అది దుష్టత్వమే యాకోబు 3:5-8. ఈ నాలుకతో దేవుని స్తుతింతుము ఇదే

నాలుకతో కొండెములు, బూతులు, అబద్ధములు ఈర్ష్యతో కూడిన మాటలు మాట్లాడి దూరం అవుతాము. సంఖ్యా 16 :3 (కోరహు)

**3. గర్వం :** గర్వం నాశనమునకు ముందు గర్వం నడుచును అని దేవుని వాక్యం చెప్పుచున్నది. కాని చాలామంది జీవితములలో నాకు ఏమిటి? నేను ఎందుకు తగ్గించుకోవాలి? అదే తత్వం ఈ రోజులలో మనం చూస్తున్నాము. ఈ గర్వం మనిషి పతనమునకు దారి తీస్తుంది. అదే విధముగా దేవునికి దూరం చేస్తుంది. 2 దిన 26:16 (ఉజ్జియా)

**4. దురాశ :** దురాశ దుఃఖమునకు చేటు అని పెద్దలు చెప్పిన సామెత యాకోబు 1:14-15 ప్రతి వాడును తన స్వకీయమైన దురాశ చేత ఈడ్వబడి మరుల కొల్పబడినవాడై శోధింపబడును. దురాశ గర్భము ధరించి పాపము కనగా, పాపము పరిపక్వమై మరణముకనును. నా ప్రియ సహోదరులారా మోసపోకుడి. ఇందువలన కూడా వ్యక్తి రక్షణ కోల్పోతాడు. 2 రాజులు 5:23-27 (గేహజి)

**5. మాట వినుక పోవుట :** మాట వినుక పోవుట వలన కూడా రక్షణ కోల్పోతాము. అందుకు మనము ఆదాము హవ్వను జ్ఞాపకం తెచ్చుకోవచ్చు. దేవుని సన్నిధిలో ఎంతో సంతోషముతో ఉండవలసిన ఆదాము హవ్వ ఏదేను వనము నుండి బయటకు గెంటి వేయబడినారు 1 సమూ 15:11 (సౌలు).

**6. ధనము :** ధనము ఎందుకనగా ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము. కొందరు దానిని ఆశించి విశ్వాసము నుండి తొలగిపోయి నానాబాధలతో తమ్మును తామే పొడుచుకున్నారు అని వాక్యము తెలియజేయుచున్నది. సంఖ్యా 22 :7 (బిలాము)

చివరిగా శరీరము ఇది ఎక్కువగా సుఖం కోరుకుంటుంది. రోమా 8:8 కాగా శరీర స్వభావము గలవారు దేవుని సంతోషపరచనేరరు. శరీర విషయముల మీద మనస్సు ఉంచే లాగా చేస్తుంది. రోమా 7 :14. అయితే నేను పాపమునకు అమ్మబడిన శరీర సంబంధినై యున్నాను. నా యందు అనగా నా శరీరమందు మంచిది ఏదియు నివసింపదని నేనెరుగుదును, అయ్యో, నేనెంత దౌర్భాగ్యుడను అని పలుకుచున్నాడు పౌలు. ఈ శరీరము ద్వారా రక్షణ పోగొట్టుకున్నాడు సంసోను. కావున శరీరము దేవుడు ఇచ్చినది కావున దీనిని మనం ఎంతో జాగ్రత్తగా కాపాడుకోవాలి. లేదా రక్షణ కోల్పోతాము. బాప్తిస్మము తీసుకున్నాను కదా నేను రక్షింపబడిపోయాను అని అనుకొని జీవిస్తున్నవారు చాలామంది ఉన్నారు. పై లక్షణములు కలిగి అంతం వరకు జీవించువాడుగా ఉండాలి. అందుకే పౌలు మీ స్వంత రక్షణ భయముతోను వణుకుతోను కొనసాగించండి అని తెలియజేచున్నారు.

– ఎడిటర్, రెవ. జేసుదాస్ గారు

అంకిరెడ్డిపాలెం.

# ఏది ముఖ్యం ?

| | | | |
|---|---|---|---|
| ❖ | చదువు కన్నా | - | సంస్కారం మిన్నా |
| ❖ | విద్య కన్న | - | వినయం మిన్నా |
| ❖ | జాతి కన్నా | - | నీతి మిన్నా |
| ❖ | మతం కన్నా | - | మానవత మిన్నా |
| ❖ | కులం కన్నా | - | గుణం మిన్నా |
| ❖ | క్వాంటిటీ కన్నా | - | క్వాలిటీ మిన్నా |
| ❖ | ఫ్యాషన్ కన్నా | - | కంపాషన్ మిన్నా |
| ❖ | ఎకనమిక్స్ కన్నా | - | ఎతిక్స్ మిన్నా |
| ❖ | హిస్టరీ కన్నా | - | హ్యూమానిటీస్ మిన్నా |
| ❖ | కంప్యూటర్ కన్నా | - | క్యారెక్టర్ మిన్న |
| ❖ | మనీ కన్నా | - | మోరల్స్ మిన్న |

# కొన్ని నిత్య సత్యాలు

❖ తల్లికంటే లోకంలో నమ్మకస్థులు ఎవ్వరు ఉండరు.

❖ ప్రజలు అందాన్నే చూస్తారుకానీ..... గుణాన్ని కాదు.

❖ నువ్వెవ్వరిని ఎక్కువగా ప్రేమిస్తావో....
వారే నిన్ను అందరికంటే ఎక్కువగా బాధపెడతారు.

❖ గౌరవ మర్యాదలు డబ్బుకే గాని.. మనిషికి కాదు.

❖ అన్నిటికంటే ముఖ్యమైనది నీ పెదవి దాటి
నీ చెవికే చేరిన మాట ఎన్నటికి రహస్యము కానేకాదు.

సబ్ ఎడిటర్
పాస్టర్. మార్త జేసుదాసు B.Th., B.D.,

"ఒకరి అహం దెబ్బతినకుండా రెండవ వారు మాట్లాడటం నేర్చుకోవాలి"



# జాన్ వెస్లీ

## ప్రార్థన జీవితం

1791 మార్చి 9వ తేదీన జాన్ వెస్లీ మృతదేహాన్ని సమాధి చేశారు. అతడీ లోకంలో వదిలి వెళ్ళినవి మంచి పుస్తకాలు కొన్ని, వాడకం వల్ల బాగా నలిగిన పాస్టరు గౌను, గిట్టనివారి విమర్శల మూలంగా మసిబారిన పేరు ప్రఖ్యాతలు. అతడు మరొకదాన్ని కూడా వెనుక విడిచి వెళ్ళాడు. పునాదుల వరకూ కదలిపోయిన ఇంగ్లండు దేశం, జాగృతమైన ఆధ్యాత్మిక జీవనంతో పులకరింతలు పోతున్న క్రైస్తవ సంఘం. విస్తారంగా అపొస్తలిక దృష్టి, వరాలు కలిగిన వ్యక్తి వెస్లీ. అన్నిటికన్నా ముఖ్యంగా నిత్యత్వపు దృక్పథంలో అతడు జీవించాడు. కాలం కొంచమేనన్న ఆలోచన, చేయవలసిన పని ఎంతో ఉన్నదన్న ఆవేదన, చేయాలన్న ఆవేశం, వీటితో అతడు కదంతొక్కుతూ, బోధిస్తూ, బ్రతిమిలాడుతూ హెచ్చరిస్తూ, దారిచూపుతూ కదిలాడు. విశ్వాసంలోనూ, విజ్ఞాపనలోనూ మహా వీరుడు వెస్లీ. అనేకమార్లు దయ్యాలు పట్టినవారిని అతని దగ్గరికి తెస్తే అతని ప్రార్థనకు జవాబుగా దయ్యాలు పారిపోయాయి. దయ్యాలు వెళ్ళడమే కాదు, రోగులు స్వస్థపడ్డారు.

వెస్లీ ఉపన్యసిస్తుంటే శ్రోతల మీదికి దైవశక్తి దిగివచ్చేది. పరిశుద్ధాత్మ శక్తి క్రిందికి వందలమంది వచ్చేవారు. ప్రార్థన జవాబుగా వారి దేహాలకు, ఆత్మలకు స్వస్థత లభించేది. దేవుని శక్తికి లోనై కేకలు పెడుతున్నవారిని చూసి ఒక వైద్యునికి అభ్యంతరం కలిగింది. అతడు వెస్లీ మాట్లాడుతున్న మీటింగుకి వచ్చాడు. అతనికి తెలిసిన ఒకామె దైవశక్తికి లోనయింది. పెద్ద పెద్ద చెమట బిందువులు ఆమె ముఖం నుండి పడ్డాయి. ఆమె ఎముకలన్నీ వణికాయి. ఆమె దేహమూ, ఆత్మా స్వస్థత పొందినప్పుడు ఒక్క క్షణంలో ఆ వైద్యుడు దేవుని హస్తాన్ని గుర్తించాడు. మరొకసారి వెస్లీ సువార్త యాత్రలో ఉండగా, అనుకోకుండా అతనిని గుఱ్ఱం కాలు బెణికింది. ఆదుకునేందుకు అక్కడెవరూ లేరు. అతడు గుఱ్ఱం దిగి ప్రార్థించగానే కాలు మామూలుగా అయిపోయింది.

పశ్చాత్తపపడి దేవునితో సమాధానపడవలసిందని, లేకుంటే శాశ్వత నరకం తప్పదని వెస్లీ అందరినీ బ్రతిమాలేవాడు. పాప విముక్తి తనకు ఉందని అబద్ధపు ఆశలు పెట్టుకున్నవారికి,

అతని సూటియైన వాక్యబోధ మూలంగా వారి మత ముసుగులు తొలగిపోయేవి. పాపులను, వెస్లీ నమ్మాడు. క్రీస్తులో దేవుని ప్రేమను బోధిస్తూ, సువార్తను తిరస్కరిస్తే కలిగే దురవస్థల గురించి హెచ్చరికలు ఇస్తూ దేవుని మనసంతటినీ శ్రోతలకు వెల్లడి చేసేవాడు. "ప్రేమ, కృపల గురించి బోధించకముందు పాపం, ధర్మశాస్త్రం, తీర్పుల గురించి నేను బోధించవలసి ఉంది" అని అతడు వ్రాశాడు.


జాన్ వెస్లీ, ఇతర మెతడిస్టు బోధకులు పరిశుద్ధీకరణ గురించి ధైర్యంగా బోధించడమే గాక, తామూ అందుకు ప్రతీకలుగా ఉండేవారు. క్రీస్తులో చైతన్యపూరితమైన విశ్వాసం యొక్క ఫలితం సంపూర్ణ పవిత్ర జీవనం అని వెస్లీ అవిశ్రాంతమైన తీవ్రతతో బోధించాడు. వేరొక బోధకునికి సలహా ఇస్తూ, వెస్లీ ఇలా రాశాడు, "పాపం నుండి పరిపూర్ణమైన రక్షణలోకి సాగాలని విశ్వాసులను నీవు గట్టిగా వత్తిడి చేయకుండా ఎలాంటి ఉజ్జీవము రాదు".

తన 83వ యేట వెస్లీ తాను రోజులో 15 గంటలకంటే ఎక్కువ సమయం రాయలేక పోతున్నాననీ, కన్నులు సహకరించడం లేదనీ చెప్పాడు. తన మరణ దినం వరకు అతడు నమ్మకంగా సువార్త ప్రకటించాడు. తన సమయం విషయంలో అతడు అంత గొప్ప బాధ్యత కలిగి ఉండడమే వృద్ధాప్యంలో అతని ఉత్తేజానికి ఆత్మ తీవ్రతకూ కారణం, ప్రతి తలంపు, బాట, చర్య కూడా నిత్యత్వం దృక్పథంలోనే అతడు చూసేవాడు.

అతడు చేసిన కాయకష్టం, అసంఖ్యాకమైన పనిపాటలు, రాకపోకలు, అన్నిటి మధ్య వెస్లీకి దేవునితో రహస్యమైన సన్నిహిత జీవనం ఉంది. పని ఎక్కువై అలసిపోయినప్పుడు ప్రార్థనలో ఉండి నూతన బలాన్ని అతడు పుంజుకునేవాడు. ఉదయం ఒక గంట, సాయంత్రం ఒక గంట ప్రార్థనలో ఉండడమనేది తన జీవితమంతా వెస్లీ ఖచ్చితంగా అమలుపరచిన దినచర్య. అతడు మొదట తన ప్రార్థనతో పరలోకాన్ని, నరకాన్ని కంపింపజేశాడు. గనుకనే తన బోధలతో ప్రపంచాన్ని కంపింపజేయగలిగాడు. అతని బోధలలో నిత్యత్వానికి చెందిన ఒక ఆత్రుత కనిపించేది. అందుకు కారణం తన మోకాళ్ళపై అతడు అనునిత్యం ఆ నిత్యత్వాన్ని స్పర్శించడమే.

సబ్ ఎడిటర్

**పాస్టర్. మార్త జేసుదాసు** B.Th., B.D.,



# వేదాలలో క్రీస్తు

## వేదములు, ఉపనిషత్తులు భగవద్గీత ....... బైబిలు

**శ్లోకము** : "రక్తప్రోక్షణం
పాప వినాశం"

**భావము** : పాపము పోవలెనంటే రక్తము ప్రోక్షింపవలెను.

**బైబిలు** : "రక్తము చిందింపకుండ పాపక్షమాపణ కలుగదు" (హెబ్రీ12:22)

**శ్లోకము** : "సర్వపాప పరిహారో"
రక్త ప్రోక్షణ మవశ్యకం
తద్ రక్తం పరమాత్మేన
పుణ్యదాన బలియాగం"

**భావము** : సర్వజనుల పాపములకు రక్తము ప్రోక్షింపబడకుండా విమోచనము కలుగదు. ఆ రక్తము దేవుని రక్తమై కృపాయాగము కావాలి.

**బైబిలు** : కావున సర్వసృష్టికర్తయైన ప్రభువైన యేసుక్రీస్తు మనలను తన కృపను బట్టి పాపమునుండి విమోచించుటకు గాను రక్త మాంసములలో పాలివాడాయెను. ఏలయనగా ఆయన దేవదూతల స్వభావమునుదరించుకొనక, అబ్రాహాము సంతాన స్వభావమును ధరించుకొని యున్నాడు". (హెబ్రీ 2:14-16). ఇది నా రక్త, పాపక్షమాణ నిమిత్తము ప్రజలందరి కొరకు చిందింపబడిన నిబంధన రక్తము. (మత్తయి 26 : 28, మత్తయి 1 : 21, 1 పేతరు 1 : 19)

**శ్లోకము** : కుతివతాన్ నూరయ తీత్ కుమారః

**భావము** : పాపము పోగొట్టువాడు కుమారుడు.

**బైబిలు** : మానవ శరీరవతారియైన అనగా కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపమునుండి మనలను పవిత్రునుగా చేయును. (1 యోహాను 1:7)

ఎడిటర్ రెవ. జేసుదాసు గారు



NO MONEY IN LEARNING
LITTLE SECRETS
PONDER THINK



On board the Tippu Sultan from Cochin to Minicoy, the sea became a little rough and I was unable to take a stroll on deck, too many people ran up to help me to keep my balance, I flopped in a deck chair next to Umesh Agarwal Manager of State Bank of India. You write jokes on Punjabis, Haryanis Marwaris and other ethnic types, do you know any about bankers, he asked.

Bankers and jokes don't go together I replied. Agarwal proceeded to tell me one "There was once a sexton who rang the Bell in a church. That was the only means of support as he was unlettered and could not even sign his name.

Came a circular from the Church authorities ordering the dismissal of all who could not read or write employed in the Church. So the poor fellow lost his job as a bell ringer.

He opened a small tea-stall near the Church. It prospered. He opened a second a third and forth till he had a chain of Restaurants across the country. He became a Multi Millionaire.

One day the Parde of the Parish come to ask for a donation to repair the Church. The Millionaire generously donated a Million pounds. The grateful padre wrote a subscription voucher with a figure of a million pounds and asked him to sign it. The Millionaire replied "If I could have signed my name, I would still be ringing the Church Bell.

## LITTLE SECRETS

If, you want to gain love give it away
To win a game, do not quit, you need to play
Speak only when you have something to say
Make at least one person Happy in a day
To be near God, always keep smiling
Learn from you past and stop wailing
Throw away all hatred and start loving
Remember that love only grows by giving
Never beg or steal or borrow

Keep your mind broad not narrow
Give happiness and share others sorrows
Only then you will see a **happier tomorrow**

Indeed man seems to be the only species which can think one way and act another way. He can have his secret interior and exhibit an entirely false outward appearance. What an enigmatic power God has given to man. This power to put on mask plays great havoc in our life it leads to painful misunderstanding bitter disappointments and gnawing doubts and suspicious. Families have been broken friends have had irreparable break down, battles have been fought and the innocent have been victimized on account of this villainous power.

Masking the interior self with a false exterior may be temporarily profitable, but the mask cannot last to long. One may drink in secret but can he hide the effects of drinking ? If so how long ?

The disharmony between the interior and the exterior behavior will land a man into untold misery and unabated mental agony

It will distort his original image like a broken mirror an despoil the grace of his personality. No wonder Judas who offered a friendly kiss while betraying the Maste ended his life by hanging on a tree.

One may perhaps dupe others but none can dupe his own self.

**Mr. Philip P. Bennie,**
Hyderabad



# పత్రిక పోషకులు

- ❖ అమ్రిత మైదుకూరి - హైదరాబాదు
- ❖ ఫిలిప్ పి. బెన్ని - హైదరాబాదు
- ❖ M అఖిల్ , M సందీప్, అంకిరెడ్డిపాలెం

M బాబి, M మహేష్ : అంకిరెడ్డిపాలెం

మీరు కూడా పాలిభాగస్థులు కండి
అనేక ఆత్మీయ జీవితాలను క్రీస్తు కొరకు వెలిగించండి

జ్ఞానులు విడువకయుండిన యెడల అది నిన్ను కాపాడును. 4 : 6

# యౌవనస్థులారా మీరు బలవంతులు

1 యోహాను 2:14



క్రీస్తునందు ప్రియ యౌవనస్థులకు యేసుక్రీస్తు నామమున శుభాభివందనములు. ఈ సమయమున ఈ చిన్న మాస పత్రిక ద్వారా మిమ్మల్ని కలుసుకున్నందుకు మేమెంతో సంతోషించుచున్నాము. యౌవన జీవితం ఎంతో శ్రేష్టమైనది. అందుకే దేవుని వాక్యం యౌవనసులైన మీరు బలవంతులని, దేవుని వాక్యం మీ యందు నిలిచియున్నదని తెలియజే చున్నది. బలవంతులైనటువంటి మిమ్ములను దేవుడు "ఫరో యొక్క రధాశ్వములతో పోల్చుచున్నాడు".

పరమగీతం 1 : 9 రధాశ్వములు అనగా రధమునకు కట్టిన గుర్రములు అని అర్థం. ఫరో యొక్క రధాశ్వములు చాల శ్రేష్టమైనవి అందుకే సొలోమోను ఐగుప్తు నుండి రధములను రౌతులను కొనినట్లు చూడగలము.

2 దినవృత్తాంతము 1 : 16 అట్టి శ్రేష్టమైన రధాశ్వములతో నిన్ను పోల్చుట ఎంత ధన్యకరము.

**ఈ రధాశ్వములకు ఉన్న కొన్ని ప్రాముఖ్యమైన లక్షణములు :**

1. బలము (Strength) : దానియేలు 11:32, యెషయా 40:31, 1యోహాను 2:14
2. ధైర్యము (Courageous) : యోబు 39 : 22, సామెతలు 28 : 1
3. ఐక్యత (Unity) : కీర్తన 133 : 1, ఎఫెస్సీ 4 : 1
4. నమ్మకము (Faithfulness) : 2 తిమోతి 2 : 2, లూకా 12 : 42

ఇట్టి లక్షణములను నీవు కలిగివుండవలెనని దేవుని ఉద్దేశ్యమైయున్నది. సంఘమునకు కట్టబడియున్న నీవు బలవంతుడవై ధైర్యము వహించి ఐక్యతతో నమ్మకముగా ముందుకు సాగాలని ఈ మాటల ద్వారా మిమ్మును హెచ్చరిస్తూ, మీ కొరకు ప్రార్థిస్తూ ముగించు చున్నాను. దేవుడు మిమ్ములను దీవించును గాక. తన పనికై మిమ్ములను వాడుకొనును గాక ! మీరు కూడ మా పరిచర్య కొరకు ప్రార్థించండి.

**సబ్ ఎడిటర్**

**పాస్టర్. మార్త జేసుదాసు** B.Th., B.D.,

# PATIENCE
# ఓర్పు



A rich lady telephoned to the manager of Ravindra Bharati, the biggest auditorium in Hyderabad. "I came to the concert Yesterday, She told, and lost my necklace. Did any body find it there ? The manager told "Hold the line. I will enquire with the cleaning department and let you know" He went to the Scavenger and enquired about the necklace. He said that hefound it and gave it to the clerk. The manager came to the phone but the frustrated rich lady already cradled the phone. She never called again. And nobody claimed the costly ornament.

We all find fault with the rich lady for not having enough patience. But when we pray we will do the same mistake. We do not have encough patience to wait upon the Lord. The importante widow in Jesus' parable got what she wanted because of her unceasing persistance. Lk 18 : 1

Delay does not mean denial. Pray with patience Blessed are all they that wait for him. Isa 30 : 18



Miss. Havilah Pramodini
9th class, Loyola Public School,
Guntur.

# సాక్ష్యం (విడుదల)

నా పేరు గాలి రవికుమార్. నేను సౌదిలో నివాసముంటున్నాను. బ్యాంక్‌లో కొంత ప్రాబ్లమ్ జరిగి నామీద వ్యతిరేకంగా కేసు పెట్టినారు. నాకు తోడుగా ఇద్దరిపై కేసు ఫైల్ చేసారు. ఎంతో సమస్యను ఎదుర్కొంటు 6 నెలలు చెరసాలలో బందీగా ఉంటున్న సమయంలో మా వదినగారు విజయ నిర్మల హైదరాబాద్‌లో కల్వరి టి.వి.లో పాస్టరు మార్త జేసుదాస్ గారి వాక్యం విని ఫోన్ చేసి ప్రార్థన చేయించినారు. ప్రతిరోజు ఉదయం 5 గం.ల నుండి 6 గం.ల వరకు జరిగే ప్రార్థనా యోధుల సహవాసంలో నా సమస్యను పెట్టి ప్రార్థన చేశారు. అదే విధంగా నాయుడుపేట కొండ మీద ఉపవాస ప్రార్థనలో కూడా బలంగా ప్రార్థనా యోధుల సహవాసంలో ప్రార్థన చేయగా వెంటనే విడుదల పొందాను.

సమస్త ఘనత మహిమ దేవునికే చెల్లును గాక. భార్య, కుమారుడు కొరకు, నా ఉద్యోగం కొరకు ప్రార్థించండి.

# మార్నింగ్ ప్రేయర్ సెల్

ప్రతిరోజు ఉదయం 5గం.నుండి 6గం. వరకు మీ కొరకు ఏర్పాటు చేసియున్న మార్నింగ్ ప్రెయర్ సెల్ 12మంది ప్రార్థన యోధులతో మరియు రెవ. జేసుదాసుగారు, మార్త జేసుదాసు గారు (తొలకరి వాన) మీతో ముఖాముఖిగా మాట్లాడి మీ సమస్యల కొరకు ప్రార్థన చేస్తారు. ఫోన్ చేసి మీ సమస్యల నుండి విడుదల పొందగలరు

# అద్భుత సాక్ష్యం

నా పేరు పర్వీన్, మాది నల్గొండ జిల్లా, చిలుకూరు గ్రామం. నేను ముస్లీం కుటుంబంలో జన్మించాను మా అమ్మగారి పేరు మహబూబి స్కూల్లో వర్క్ చేస్తారు. కొంత డబ్బు స్కూల్ నుండి రావలసి ఉన్నది. ఎంతో కాలంనుండి రావడం లేదు నేను కల్వరి టి.వి.లో మార్త జేసుదాసు గారి వాక్యం విని ఫోన్ చేసి ప్రార్థన చేయించుకున్నాను. మార్నింగ్ ప్రెయర్ సెల్‌లో ప్రార్థించగా దేవుడు అద్భుత రీతిగా డబ్బులు రావడానికి కృప చూపించారు. అలానే నా తమ్ముడు అజీజ్ మంచి మార్కులతో పాస్ అయ్యాడు. భయంకరమైన యాక్సిడెంట్ నుండి తప్పించబడ్డాడు. దేవునికే మహిమ ఘనత కలుగును గాక! మా కొరకు ప్రార్థించిన సేవకులు ప్రార్థనాబృందమునకు మా కుటుంబము తరపున వందనాలు.



# పుట్టినరోజు శుభాకాంక్షలు

**2015 జనవరి 27, ప్రభు మోజెస్**

**ఫిబ్రవరి 7 – ఫిలిప్పు బెన్నీ**



ప్రభు మోజెస్

Mrs. మార్గరేట్ గ్లోరి, Chief Railway Officer



మొదటి జ్ఞాపకార్థ కూడిక సందర్భముగా

**2014, డిసెంబర్ 19 శుక్రవారం**

ఆ సందర్భముగా అనాధ పిల్లలకు, స్కూల్ పిల్లలకు భోజనాలు, నోట్ బుక్స్, ఫ్రూట్స్, (బెడ్ షీట్స్ వృద్ధులకు) ఫిలిప్ బెన్నీ గారి సమక్షంలో స్తుతి ప్రార్థన మందిర అంకిరెడ్డిపాలెం ప్రాంగణంలో జయకరముగా జరిగినది

---

లిల్లీ బాయి గారి జ్ఞాపకార్థ కూటము ఫిబ్రవరి 10న

అనాధ పిల్లలకు, స్కూల్ పిల్లలకు భోజనాలు, నోట్ బుక్స్, ఫ్రూట్స్

స్తుతి ప్రార్థన మందిర ప్రాంగణంలో జరిగినది






# ప్రార్థించండి...

- అనేక కుటుంబాలకు ఆశీర్వాదకరంగా ఉన్న **"తొలకరి వాన"** టి.వి. పరిచర్యకు చాలామంది పాలిభాగస్తులుగా వున్నారు.
- తల్లిని తండ్రిని కోల్పోయి నిరాదరణలో ఉన్న వారికి ప్రేమను పంచుతున్నాము. వారి కొరకు నిర్మితమవుతున్న Orphanage Building అనాథ శరణాలయము కొరకు ప్రార్థించండి, సహకరించండి.
- 2014 అక్టోబర్ 2వ తేది నుండి ఉదయ కాలపు ప్రార్థన 5 గం॥ల నుండి 6 గం॥ల వరకు ప్రేయర్ సెల్ ఏర్పాటు చేయడం జరిగినది. 12 మంది ప్రార్థనాయోధులు మీ కొరకు ప్రార్థించెదరు.
  మీ ప్రార్థన అవసరతల కొరకు ఫోన్ ద్వారా పంచుకొని ఆత్మీయ మేలులు పొందగలరు.
- తొలకరివాన టి.వి. స్పాన్సర్స్ కొరకు ప్రార్థించండి, సహకరించండి

**గమనిక : ప్రేయర్ ఆయిల్ బాటిల్స్ సిద్ధముగా ఉన్నవి సంప్రదించండి**

## పరీక్షలకు సిద్ధపడుచున్న
## విద్యార్థినీ విద్యార్థుల కొరకు ప్రార్థించండి

### మీరుకూడ పాలి భాగస్తులు ఎందుకు అవ్వకూడదు?

"తొలకరి వాన" టి.వి. పరిచర్య అనేకమందికి ఆశీర్వాదకరంగా ఉన్నది
ఈ పరిచర్యలో మీరు పాలిభాగస్థులు అవ్వండి అనేక ఆత్మలను
రక్షించడానికి మీ వంతు సహకారం అందించండి స్పాన్సర్
చేయాలనుకుంటున్నవారు మమ్ములను సంప్రదించగలరు
మా ఫోన్ నెం. 9052415719, 9391130945

**విలువ గల సొత్తులేవియు జ్ఞానముతో సాటికావు 8 : 11**

❖ డిశంబరు 22వ తేది సెమి క్రిస్మస్ సెలబ్రేషన్స్ ఘనముగా జరిగాయి. రెవ. జీవన్ కుమార్ ఏలూరు, ప్రభు మోజెస్ హైదరాబాద్, ప్రత్తిపాడు నియోజక వర్గ ప్రెసిడెంట్స్ ఆధ్వర్యంలో స్తుతి ప్రార్ధన మందిరములో జయకరముగా జరిగాయి.



**"యేసే జవాబు" పత్రిక కావలసిన వారు మాకు ఫోన్ చేయండి లేదా మీ అడ్రస్‌ను SMS చేయగలరు**

*If undelivered returns to*

Our Address :

**K. JESUDAS PASTOR**

**Praise Prayer Fellowship**

Ankireddy Palem,

GUNTUR-5, A.P, India

Ph: 9052415719, 9391130945

**ఆరాధన సమయములు :**

ఉదయకాలపు ప్రేయర్ సెల్ : ఉ॥ 5గం.

ఆదివారం ఉ॥ 8 గం॥ సండేస్కూలు

ఆదివారం ఉ॥ 11 గం॥ ఆరాధన

బుధవారం స్త్రీలకూడిక రాత్రి 8 గం.

శనివారం రాత్రి 8 గం విజ్ఞాపన కూడిక

ప్రతినెల 2వ శుక్రవారం

ఉ॥ 11 గం ఉపవాస కూడిక

Mail ID : marthakopuri@gmail.com

Youtube : Tolakarivaana T.V. programme by Martha Jesudas

Face Book : mathajesudas, marthakopuri